
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
5 PM
మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
గురువారం, ఆగస్టు 13, 2026
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

## సింగపూర్ మోడల్‌తో
# అమరావతిని నిర్మిస్తున్నాం



**అమరావతి, ఆగస్టు 13 :** సింగపూర్ మోడల్‌తో అమరావతిని నిర్మిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సీడ్ యాక్సెస్ రోడ్డుతో అమరావతికి కనెక్టివిటీ పెరగనుందని పేర్కొన్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు రెండో దశను, బకింగ్‌హామ్ కెనాల్‌పై స్టీల్ బ్రిడ్జిని (గురువారం) సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. రాజధాని లేకపోతే మనం ఏమీ చేయలేమని గ్రహించానని తెలిపారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన అమరావతి రైతులకు పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. రైతులు లేకపోతే రాజధాని లేదని చెప్పుకొ చ్చారు. ఆనాడు అమెరికాలో పర్యటించి.. సైబరాబాద్ రూపకల్పన చేశామని ప్రస్తావించారు. రూపాయి తీసుకోకుండా అమరావతి కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్ రూపొందించిందని సీఎం కొనియాడారు. ఏపీకి గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. అమరావతి రైతుల త్యాగమే కాదని.. స్ఫూర్తి కూడా చాలా గొప్పదని కొనియాడారు. నాడు రాజధాని ఎక్కడ కట్టాలనే కన్ఫ్యూజన్ ఉండేదని తెలిపారు. శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఇందుకోసం ఓ కమిటీ వేశారని ప్రస్తావించారు. రాజధానిగా అమరావతినే మెజార్టీ ప్రజలు కోరుకున్నారని ప్రస్తావించారు. ప్రజల నిర్ణయం మేరకే రాజధాని అమరావతి నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. ఆనాడు సైబరాబాద్‌ను నిర్మించామని చెప్పారు. హైదరాబాద్ ఆదాయం పెరగడానికి తాను చేసిన అభివృద్ధే కారణమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## జమ్మూ కశ్మీర్‌లో గంటల వ్యవధిలో
# మళ్లీ భూ ప్రకంపనలు



శ్రీనగర్, ఆగస్టు13: జమ్మూ కశ్మీర్ లడఖ్‌లోని లేహ్‌లో మళ్లీ భూ ప్రకంపనలు వచ్చాయి. గురువారం ఉదయం 9.54 గంటలకు భూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 4.3గా నమోదయింది. భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ (ఎన్‌సీఎస్) వివరించింది. ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కానీ జరగలేదని వెల్లడించింది. అయితే గురువారం ఉదయం 6 గంటలకు భూప్రకంపనలు వచ్చాయని తెలిపింది. దీని తీవ్రత 5.5గా నమోదు అయిందని పేర్కొంది. కేవలం నాలుగు గంటల వ్యవధిలో ఈ భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. లడఖ్ తరచూ భూకంపాలు సంభవించే ప్రాంతంగా ఉన్న సంగతి తెలిసిందే.

## ఎర్రకోట పేలుళ్ల వెనుక
# అల్‌ఖైదా



**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో 2025 నవంబర్‌లో జరిగిన పేలుడికి అల్‌ఖైదా అనుబంధ సంస్థ 'అల్‌ఖైదా ఇన్ ద ఇండియన్ సబ్‌కాంటినెంట్' (ఏక్యూఐఎస్) కారణమని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్‌ఎస్సీ) అధికారికంగా పేర్కొంది. ఆగస్టు 10న విడుదలైన యూఎన్‌ఎస్సీ విశ్లేషణాత్మక సహాయ, ఆంక్షల పర్యవేక్షణ బృందం తన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. 2025 నవంబర్ 10న రాత్రి 7 గంటల సమయంలో ఎర్రకోట సమీపంలో కదులుతున్న హ్యుందాయ్ ఐ20 కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. కారును ఉమర్-ఎ-నబీ నడిపినట్లు దర్యాప్తులో గుర్తించారు. అతడే ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ దాడిని తొలుత పాకిస్థాన్ కేంద్రంగా ఉన్న జైష్-ఎ-మొహమ్మద్ (జేఈఎం) అని అయి ఉంటుందని అనుమానించారు. ఓ సభ్య దేశం కూడా వరుస దాడులతో పాటు రెడ్‌ఫోర్ట్ పేలుడికి జేఈఎం కారణమని పేర్కొన్నట్లు యూఎన్‌ఎస్సీ నివేదిక తెలిపింది. తాజాగా ఏక్యూఐఎస్‌కు అధికారికంగా ఆపాదించడం ఈ కేసులో కీలక పరిణామంగా మారింది.

## ఇందిరమ్మ ఫ్లాట్లపై బిగ్ అప్‌డేట్..
# నేడే శంకుస్థాపన.




హైదరాబాద్: నగరంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి సౌకర్యం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి నేడు శ్రీకారం చుట్ట నున్నారు. కేపీహెచ్‌బీ కాలనీలో సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు భూమిపూజ చేయనున్నారు. హైదరాబాద్ పరిధిలో మొత్తం లక్ష ఫ్లాట్ల నిర్మాణాన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. జఖ=జు పరిధిలో 12 వేల ఫ్లాట్ల నిర్మాణాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం చేపడుతోంది. ఇం దులో భాగంగా తొలి దశలో 18 ప్రాంతాల్లో 7,340 ఫ్లాట్లను నిర్మించేందుకు సిద్ధమైంది. హైదరాబాద్‌లోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ ప్రాజెక్టులను నిర్మిం చబోతున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.807.40 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. పథకం కింద ఇం దిరమ్మ ఫ్లాట్లలో ఒక్కో యూనిట్‌కు ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ ఇవ్వనుంది. అంటే మొత్తం ఫ్లాట్ నిర్మాణారికి రూ.11 లక్షలు కాగా.. లబ్ధిదారుడి వాటా రూ.6 లక్షలుగా నిర్ణయిం చారు. ఒక్కో ఫ్లాట్‌లో 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియా, 528 చదరపు బిల్టప్ ఏరియా ఉండేలా నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ఇందిరమ్మ ఫ్లాట్లను పొందాలి అంటే లబ్ధిదారుడి కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షలు దాటకూడదు. అలాగే దరఖాస్తుదారుడికి జఖ=జు పరిధిలో ఎలాంటి సొంత ఇల్లు, స్థలం లేదా ఫ్లాట్ ఉండకూడదు. ఒక ఫ్యామిలీకి కేవలం ఒక ఫ్లాట్ మాత్రమే కేటాయిస్తారు. దరఖాస్తుదారు ప్రస్తుతం నివసిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ప్రాజెక్టుకే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.


## ఆధార్ యూజర్లకు
# గుడ్ న్యూస్.

**హైదరాబాద్ :** ఆధార్ కార్డు వినియోగదారులకు యూఐడీఏఐ శుభవార్త చెప్పింది. ఆధా ర్‌లో తమ ఈమెయిల్ చిరునామాను మారు ్చకోవడానికి ఇకపై ఆధార్ సేవా కేంద్రాలకు వెళ్లి గంటల తరబడి క్యూలలో వేచి చూడాల్సిన అవసరం లేదు. వినియోగదారుల సౌకర్యార్థం, ఈ ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ తమ స్మార్ట్‌ఫోన్‌లోని అధికారిక ఆధార్ యాప్ ద్వారానే ఈమెయిల్ అడ్రస్‌ను అప్‌డేట్ చేసుకునే కొత్త వెసులుబాటును అందుబాటుల ోకి తెచ్చింది. గతంలో ఆధార్ కార్డులోని జనాభా సంబంధిత వివరాలు (డెమోగ్రాఫిక్ డేటా) మార్చుకోవాలంటే తప్పనిసరిగా ఆధార్ కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. ఇది సమయంతో కూడుకున్న పని కావడంతో ఉద్యోగులు, సుదూ ర ప్రాంతాల్లో నివసించే వారికి ఇబ్బందికరంగా ఉండేది. ఈ సమస్యను పరిష్కరించేందుకు, డిజిటల్ సేవలను ప్రోత్సహించడంలో భాగంగా యూఐడీఏఐ ఈ కొత్త యాప్ ఆధారిత సేవను ప్రవేశపెట్టింది. దీనివల్ల వినియోగదారులు ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా తమ వివరాలను మార్చుకునేందుకు వీలు కలుగుతుంది.




# 'సర్'లో సొంతూళ్లకే మొగ్గు

**వరంగల్:** ప్రత్యేక ఓటరు సవరణ జాబితా (ఎస్ఐఆర్) ప్రక్రియలో పట్టణాల్లో ఉంటున్న పల్లెవాసులు తమ ఓటు హక్కును పల్లెల్లో ఉంచుకోవడానికే ప్రాధాన్యతనిచ్చారు. ఈ నెల 10వతేదీతో ఎస్ఐఆర్ ప్రక్రియ ముగిసిన సందర్భంగా ఎన్నికల సంఘం విడు దల చేసిన వివరాల్లో పట్టణాల్లోని అధిక ఓట్లు శాశ్వతంగా మార్చుకున్నట్లు వెల్లడైంది. వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవ ర్గాలలో అధికంగా గ్రామీణ ప్రాంతా ల నుంచి పిల్లల చదువు, వ్యాపారం, ఉద్యోగం, ఉపాధి కోసం వచ్చిన వారు ఇంతకాలం తమ సొంత ఊళ్లలో, పట్టణ ప్రాంతంలో రెండు చోట్ల ఓట్లు వేసే వారు. ఎన్నికల సంఘం తీసుకొచ్చిన ఎస్ఐ ఆర్‌తో పట్టణాల్లో ఉంటున్న వారంతా తమ ఓటును తమ సొంత ఊళ్లలో ఉండేలా చూసు కున్నారు. ఎందుకంటే గ్రామా ల్లో ఓటు హక్కు ఉన్నట్లయితే తమకు రావా ల్సిన అన్ని రకాల ప్రభుత్వ పథకాలు, రైతు బంధు, ఉపాధి హామీ లాంటి అనేక పథకాలు వస్తాయని, లేదంటే అవన్నీ కోల్పోయే ప్రమాదముందని గ్రహిం చారు. పట్టణాల్లో ఉంటున్నా పల్లెల్లోనే ఓటు హక్కు ఉండేలా తమ ఓటును ఎస్ఐఆర్‌లో పర్మినెంట్ షిఫ్టింగ్ చేసుకున్నారు. దీంతో అటు పట్టణాల్లో ఇటు పల్లెల్లో వేసే డబుల్ ఓటింగ్‌కు అడ్డుకట్టపడిం ది. తూర్పు నియోజకవర్గం నుంచి అత్యధిక ఓటర్లు ఉన్నారు.



## కొండగట్టు అంజన్న హుండీలో
# డమ్మీ నోట్ల కలకలం.

**జగిత్యాల జిల్లా:** జగిత్యాల జిల్లా లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండ గట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం హుండీలో డమ్మీ 500 నోట్లు కనబడడం సంచలనంగా మారింది. సుమారుగా రెండు లక్షల 50 వేల డమ్మీ నోట్లను గుర్తు తెలియని వ్యక్తులు హుండీలో వేసినట్లు స్థానిక అధికారులు గుర్తించారు. వెంటనే ఈ హుండీలో నుంచి ఆ డమ్మీ నోట్లోనే తీసి పక్కకు పెట్టారు. ఎవరో కావాలనే డమ్మీ నోట్లు హనుమాన్ హుండీలో వేసినట్లు అధికారులు భావిస్తున్నారు. ఇలా ఎందుకు వేసి ఉంటారనే కోణంలో విచారణ చేపడుతున్నారు. అంతేకాకుండా ఈ నాలుగు ఐదు రోజుల్లో సిసి ఫుటేజ్ ని కూడా పరిశీలిస్తున్నారు. ఇప్పటివరకు అయితే ఆ డమ్మీ నోట్లువేసిన వ్యక్తిని గుర్తుపట్టలేదు. ఎవరో కావాలనే డమ్మీ నోట్లు హనుమాన్ హుండీలో వేసినట్లు అధికారులు భావిస్తున్నారు. ఇలా ఎందుకు వేసి ఉంటారనే కోణంలో విచారణ చేపడుతున్నారు. అంతేకాకుండా ఈ నాలుగు ఐదు రోజుల్లో సిసి ఫుటేజ్ ని కూడా పరిశీలిస్తున్నారు. ఇప్పటివరకు అయితే ఆ డమ్మీ నోట్లువేసిన వ్యక్తిని గుర్తుపట్టలేదు. యితే హుండీ భద్రత పైన భక్తుల్లో కలవరం మొదలైంది. హుండీ సమీపంలో సీసీ కెమెరాలు ఉండడ ంతో, ఈ వ్యక్తిని గుర్తుపట్టే అవకాశం ఉంటుం దని అధికారులు భావిస్తున్నారు. ఎప్పుడు రద్దీగా ఉండే ఈ ఆలయంలో కావాలనే డమ్మీ నోట్లు వేశారని తెలుస్తుంది. అయితే.. హుండీ ని పూర్తిస్థాయిలో లెక్కించిన తర్వాత.. ఈ డమ్మీ వ్యవహారం పైన పోలీసులకు ఫిర్యాదు చేసా ్తమని దేవస్థానం చెబుతున్నారు. అయితే హుండీ భద్రత పైన భక్తుల్లో కలవరం మొదలైంది.



గురువారం ,
ఆగస్టు 13, 2026

మన సమస్య ప్రజావాణి తెలుగు డైలీ



# అంతర్జాతీయ సేలింగ్ పోటీలో సత్తా చాటిన దేవరాజు కౌశిక్ వర్ధన్







**ప్రజావాణి ఆగస్టు 13 :**కమలాపూర్ మండల్ వంగపల్లి గ్రామానికి చెందిన దేవరాజు కౌనిక్ వర్ధన్ అంతర్జాతీయ సైలింగ్ పోటీలో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి సత్తా చాటాడు ఇటలీలో జరిగిన అంతర్జాతీయ సేలింగ్ ఛాంపియన్షిప్ లో పాలొ ్గన్న కౌనికి వర్ధన్ అంతర్జాతీయ స్థాయిలో 13వ స్థానంలో నిలవడం వంగపల్లి గ్రామం తో పాటు కమలాపూర్ మండలానికి గర్వ కారణంగా నిలిచింది . కమలాపూర్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో చదువుతున్న కౌనిక్ వర్ధన్ వంగపల్లి గ్రామం నుంచి అంతర్జాతీయ వేదిక వరకు ఎదిగి తన ప్రతిభను ప్రపంచానికే చాటాడు భారతదేశం తరపున జాతీయ పతాకాన్ని ధరించి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడం ద్వారా తెలంగాణకు ముఖ్యంగా కమలాపూర్ మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాడు ఇటలీ నుంచి విజయ గర్వంతో తిరిగి వచ్చిన కౌశిక్ వర్ధన్ ఇటలీలోని టోర్బెలే సుల్ గార్డ వేదికగా జరిగిన అంతర్జాతీయ సీలింగ్ పోటీలో కౌనిక్ వర్ధన్ తన ప్రతిభను ప్రదర్శించాడు సెక్రెటరీ సైదులు ×ఖీూ నేతృత్వంలో కౌనిక్ వర్ధన్ తో కూడిన బృందం అంతర్జాతీయ పోటీలకు వెళ్లింది ఈ పోటీల్లో బాలికల విభాగంలో రెండో స్థానం సాధించడం కూడా విశేషమని సెక్రటరీ సైదులు పేర్కొంటూ కౌనిక్ వర్ధన్ తో పాటు బృంద సభ్యులను అభినందించారు అంతర్జాతీయ పోటీల నుండి తిరిగి వచ్చినా అనంతరం కౌనిక్ వర్ధన్ బృందం బీసీ సంక్షేమ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ఆయన నివాసంలో కలిసి ఈ సందర్భంగా కౌనిక్ వర్ధన్ సాధించిన విజయాన్ని మంత్రి అభినందించారు కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో జన్మించిన తాను



అంతర్జాతీయ స్థాయిలో పోటీలో పాల్గొంటానని ఎప్పుడు ఊహించలేదని చెప్పాడు తనపై నమ్మకం ఉంచి ప్రోత్సహించిన కమలాపూర్ ఎం జె పి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ యజమాన్యం ఉపాధ్యాయులు తన తల్లిదండ్రులు సహకారంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు అత్యంత కఠినమైన పోటీలో విజయం సాధించాలంటే మనసు పట్టుదల దృఢ సంకల్పం అవసరమని కౌనిక్ వర్ధన్ పేర్కొన్నారు ఆయనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు హృదయపూర్వక అభినందనలు రజక జాతి ముద్దుబిడ్డ వంగపల్లి గ్రామ యువకుడు కౌనిక్ వర్ధన్ అంతర్జాతీయ సేలింగ్ పోటీలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి 13వ స్థానంలో నిలవడం పట్ల కమలాపూర్ ఎం జె పి పాఠశాల ప్రిన్సిపాల్ తాడూరి రవీంద ్ర్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు భవిష్యత్తులో కౌ నిక్ వర్ధన్ మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించి దేశానికి తెలంగాణకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు

# సముద్రంలో తెప్పబోల్తా పడి మత్స్య కారుడు మృతి

**- మంచినీళ్ల పేటలో అలుముకున్న విషాద ఛాయలు..**



**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని వజ్రపు కొత్తూరు మండలంలోని మంచినీళ్ల పేటకు చెందిన సూరడ విశాఖ (56) సముద్రములో వేటకు వెళ్ళి మృత్యువాత పడ్డాడు. తోటి మత్స్య కారులు తో గురువారము సముద్రములో వేట వెళ్ళారు. రాకాసి అలలు వల్ల బోటు బోల్తా పడడంతో సూరాడ విశాఖ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. బార్య దానమ్మ పోలీసులకు పిర్యాదు చేశారు . కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ స ఘటన తో అక్కడ విషాద ఛాయలు అలుముకున్నాయి..మృతునికి కుమారుడు తిరుపతి రాజు,కుమార్తెలు ప్రేమ, వాణీ లు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం పలాస ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

# దేవక్కపల్లిలో గుంతలమయంగా రోడ్డు.. ప్రజలకు తప్పని ఇబ్బందులు





**బెజ్జంకి, ఆగస్టు 13 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి గ్రామంలో రహదారి అధ్వానంగా మారడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.గుంతలను తప్పించుకుంటూ వాహనాలు నడపాల్సి వస్తుండటంతో ప్రమాదాల భయం నెలకొంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు దుస్థితిపై పలుమార్లు సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని వారు కోరుతున్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి నష్టం కలిగించిన సునంద రైస్ మిల్లు 22 కోట్ల కుంభకోణం - లైసెన్స్ రద్దు చేసి, శాశ్వతంగా తొలగించాలి

- **MRPS గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సునంద రైస్ మిల్లు ముందు ప్రజలు భారీ ఎత్తున నిరసన**

**గరిడేపల్లి ఆగస్టు 13(ప్రజావాణి)**

కార్యక్రమంలి చేపట్టారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ,గరిడేపల్లి మండల కేంద్రం, అంబేద్కర్ నగర్ లోని "సునంద రైస్ ఇండస్ట్రీస్"లిఅవకతవకలు జరుగుతున్నాయని, ఎలాంటి రూల్స్ పాటించడం లేదని గతంలోనే అనేకసార్లు మేము కలెక్టర్ కి,సివిల్ సప్లై ఆఫీస్ కి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి వీ=ూ కి, వీూణూ మరియు గ్రామ పంచాయతీకి, గ్రామ సభ వేదికగా కూడా ఫిర్యాదు చేయ డం జరిగింది. మేము చెప్పినదే అక్షరాలా నిజమైంది. అటు ప్రజా ఆరోగ్యాన్ని, ప్రాణాలు పోగుడుతూనే మిల్లు ప్రభుత్వాన్ని కూడా మోసం చేసింది.మిల్లులో 8000 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం మాయమై రూ. 22 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టిన విషయం ఇటీవల విజిలెన్స్ మరియు సివిల్ సప్లైస్ అధికారుల దాడిలో వెలుగు చూసింది. ఈ ఘటనకు సంబంధించి మిల్లు భాగస్వాములు మరియు అకౌంటెంట్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చిన పత్రికా మిత్రులకు మరియు నిజాయితీగా విధులు నిర్వర్తించిన ప్రభుత్వ ఉద్యోగులకు గ్రామ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అనంతరం



వారు ప్రధాన డిమాండ్లు ప్రభుత్వం ముందు ఉంచుతూ,

1. లైసెన్స్ రద్దు: ఇంత పెద్ద మోసం చేసిన సునంద రైస్ మిల్లు లైసెన్స్ ను వెంటనే రద్దు చేసి, ఆ ప్రాంతం నుండి శాశ్వతంగా తొలగించాలి. భవిష్యత్ లో ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్ళీ అనుమతి ఇవ్వకూడదు.
2. రికవరీ: ప్రభుత్వానికి జరిగిన 22 కోట్ల నష్టాన్ని బాధ్యుల నుండి 7 రోజుల్లో రికవరీ చేయాలి.
3. ప్రజల ప్రాణాలు: నాణ్యత లేని, తప్పుడు బియ్యంతో ప్రజల ఆరోగ్యం మరియు ప్రాణాలతో చెలగాటమాడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
4. బ్లాక్ లిస్ట్: సదరు మిల్లును మరియు భాగస్వాములను ప్రభుత్వ టెండర్ల నుండి శాశ్వతంగా బ్లాక్ లిస్ట్ చేయాలి. హెచ్చరిక: ప్రభుత్వం ఏ కారణం చేతనైనా మళ్ళీ ఈ మిల్లుకు అనుమతి ఇస్తే, వీ=ూ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని ప్రభుత్వానికి ముందస్తుగా తెలియపరుస్తున్నాముకాబట్టి వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, వీ=ూ గ్రామ అధ్యక్షుడు పిట్ట వెంకటేష్, ఆలంపల్లి శేఖర్, బచ్చలకూరి నాగార్జున, కొత్తపల్లి పవన్, మాతంగి రాములు, కొత్తపల్లి మైసయ్య, మాచర్ల సైదులు, పిట్ట శ్రీను,పిట్ట నాగరాజు,పిట్ట నాగార్జున,మచ్చ యల్లయ్య, నెమలి వెంకట రాములు, యూత్ సభ్యులు వట్టెకు మధు, ఆలంపల్లి రాము, కొత్తపల్లి మైసయ్య, మహిళలు మాజీ ఎంపీటీసీ నకిరేకంటి సువార్త సైదులు, మేడే కరుణమ్మ, నెమలి వెంకటలక్ష్మి, రాములమ్మ, మాతంగి మేరమ్మ, బచ్చలకూరి తిరపమ్మ, పిట్ట మరియమ్మ, నందిపాటి నూకలమ్మ, రేమిడాల సైదమ్మ, పిట్ట లక్ష్మమ్మ,మొదలైన వారు పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగ దారులంతా ఈకే వై సి చేయించుకోవాలి..

**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస, మందస, వజ్రపు కొత్తూరు మండల్లోని హెచ్. పి. గ్యాస్ వినియోగ దారులు తప్పకుండా ఇకే వైసి చేయించుకోవాలని కాశీబుగ్గ లోని గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి ఎం శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ నెల 15 తేదీ లోగా ఈ కె వైసి చేయించుకోవాలని కాశీబుగ్గ లోని గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి ఎం శ్రీనివాస్ స్పష్టం చేశారు.




# నర్సాపూర్‌లో భారీగా రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న అధికారులు!




**నర్సాపూర్.ఆగస్టు 13 ప్రజా వాణి**
నర్సాపూర్ పట్టణంలో భారీగా రేషన్ బియ్యం పట్టుబడింది. హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని గోండియా ప్రాంతానికి తరలిస్తున్న సుమారు 350 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నర్సాపూర్ బస్ డిపో సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బియ్యం తరలిస్తున్న లారీలను సీజ్ చేసి, అనంతరం పూర్తి వివరాలు సేకరించిన సివిల్ సప్లై అధికారులు బియ్యాన్ని స్వాధీనం చేసుకుని లింగాపూర్‌లోని రైస్ మిల్లులో భద్రపరిచారు.విజిలెన్స్ సమాచారంతో రేషన్ బియ్యన్ని లారీ పట్టివేత.విజిలెన్స్ అధికారులు అందించిన సమాచారంతో నర్సాపూర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. నర్సాపూర్ పట్టణంలోని బస్ డిపో సమీపంలో తనిఖీలు నిర్వహించగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీలు గుర్తించారు. వెంటనే లారీలను అదుపులోకి తీసుకుని సీజ్ చేశారు. అయితే బియ్యానికి సంబంధించిన పూర్తి వివరాలు, రవాణాకు సంబంధించిన పత్రాలు, బియ్యం తరలింపునకు ఉన్న అనుమతులపై స్పష్టమైన సమాచారం లేకపోవడంతో సివిల్ సప్లై అధికారులు పూర్తి వివరాల కోసం వేచి చూశారు.పూర్తి సమాచారం సేకరించిన అధికారులు.

# వేములపల్లి మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ నిర్మాణం చేయించండి

**-MCPI రాష్ట్ర నాయకులు వాస్కుల మట్టయ్య**
**-BSP మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్టల దినేష్**

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 12**
వేమనపల్లి మండల కేంద్రం అద్దంకి నార్కెట్పల్లి జాతీయ రహదారి పైన ఫ్లై ఓవర్ నిర్మించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం ఆర్డిఓ రమణారెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ వేములపల్లి మండల కేంద్రంలో అద్దంకి నార్కెట్పల్లి జాతీయ ప్రధాన రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణం లేదా సర్వీస్ రోడ్ లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రహదారి దాటే సమయం లో పాఠశాల విద్యార్థులు వృద్ధులు మరియు స్థానికులు ప్రాణాల మీదకు తెచ్చుకొని రోడ్డు దాటవలసి వస్తుంది సర్వీస్ రోడ్డు ఫ్లై ఓవర్ లేకపోవడం వలన ఇటీవల కాలంలో తరచుగా ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి చాలామంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు మరికొందరు తీవ్రంగా గాయపడుతు న్నారు గ్రామ ప్రజలందరికీ భద్రతను దృష్టిలో ఉంచుకొని సర్వీస్ రోడ్డు ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని ఆర్డిఓ కి వినతి పత్రం




ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు రాష్ట్ర నాయకులు వాస్కుల మట్టయ్య దీూ్రా నల్గొండ జిల్లా ఈసీ నెంబర్ గాలిబ్ ్ూ×వీ×వీ పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి ఫారుక్ నాయకులు పోతుగంటి కాశి తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com